మాలతిమాధవం

# MALATI-MADHAVAM

2

## SYNOPSIS

### Prologue

Two young boys, Bhurivasu and Devarata and a girl Kamandaki were studying at a Gurukul. They were very great friends and it once happened that the two boys made a promise with each other that one should give his daughter in marriage to the son of the other to cement their friendship after they grow up. Kamandaki was a witness to this promise that they made to each other.

### Story

Years rolled on. Bhurivasu became the minister of Padmavathi and he had a daughter Malati. Devarata became the minister of Kundina and he had a son Madhav. Kamandaki became a Buddhist sanyasin and was living in Padmavathi. Devarata sent his son Madhav to Padmavathi along with his friend Makarand and a trusted servant, Kalahans to study 'Rajaniti' under the guidance of Kamandaki.

In Padmavathi, King Chitraketu was almost in an imbecile state owing to the sudden and mysterious disappearance of his son and heir to the throne. The Commander of the armies Nandan was the strong man of the moment and he was wielding a great influence on the imbecile king inspite of the good efforts of the Minister Bhurivasu. Nandan wanted to marry Malati and asked Bhurivasu for her hand in Marriage and was refused by him.

While he was returning in a huff from the minister's house a blind beggar comes in his way whom he chastises. Nobody dares to interfere. Madhav and his friends who happen to pass by that way interfere and involve themselves in a fray with Nandan. While the situation was rather too critical for Madhav and his friends, Kamandaki arrives on the scene, and rescues the youths by reprimanding Nandan. Kalahans by a ruse joins the service of Nandan to be of help in future to his friends. Malati seeing the whole affair from her balcony falls in love with Madhav. Madhav and Makarand are taken to Kamandaki's Ashram and they settle down there to prosecute their studies.

Nandan by his influence over the king makes him take a sort of promise from Bhurivasu to marry his daughter Malati.

Nandan to celebrate his birthday arranges an entertainment to which he invites Malati and her father. Kalahans smuggles Madhav and Makarand as two of the entertainers. Nandan's sister Madayanti falls in love with Makarand, Madhav's friend. Events roll on and Madhav and Malati, and Makarand and Madayanti fall deeply in love with each other.

Then the marriage of Nandan and Malati is announced and Malati and Madhv are plunged into despair.

On the outskirts of the town of Padmavathi, in an underground cave, Aghoraghanta, a kapalik was worshipping the terrible deity, Karalasakti, and wants to offer the deity human sacrifice. For that purpose he sends out Kapalakundala his chief deciple to bring a virgin lady of high birth. Kapalakundala goes out and finds Malati in a state of despair, about to commit suicide, and kidnaps her with the help of Kapaliks. While they are running towards their cave with Malati, Madhav happens to see them and follows them out of curiosity, not knowing that Malati is in danger. He enters the temple and finds Malati about to be sacrificed to the Goddess by the terrible Kapalic, Aghoraghanta, Madhav rescues her and hands her over to her anxious parent.

On the day previous to the marriage, Malati followed by her maids goes to the temple of Durga where she is presented with the bridal robes brought from Nandan's house. Kamandaki by a ruse unites Malati and Madhav in holy wedlock and sends them away through a secret tunnel leading from the temple. Makarand is dressed up a Malati and is married to Nandan. After the marriage, Nandan all eager to meet his wife in the bridal chamber repulsed by Makarand in Malati's disquise. Nandan disgusted goes out and sends his sister Madayanti to pacify Malati. Madayanti finds that Malati is none other than her lover Makarand. They both run away from the house and are found and followed by Nandan and his soldiers. Makarand fights them and sends away Madayanti through Kalahans to the place where Malati and Madhv are waiting. Madhav leaving the ladies in charge of Kalahans. After sometime Kalahans also is sent to the rescue of Madhav and Makarand. Kapalakundala who has taken a vow of vengeance against Malati and Madhav is on the prowl and again kidnaps Malati, Madayanti to be sacrificed to the Goddess.

Witness the exciting sequence of events on the Screen.

# "మాలతీ మాధవం"

## కథా సంగ్రహము.

### అవతారిక.

పూర్వము, భూరివసు, దేవరాతుడు అను యిద్దరు బాలురున్నూ, కామందకియను బాలికయున్నూ, చిన్నతనమున ఒకే గురుకులమున విద్యాభ్యాసము చేయుచుండెడివారు. వారు ముగ్గురును మిక్కిలి ప్రాణస్నేహితులు. అట్లుండగా ఆ బాలు రిరువురున్నూ, పెద్దవారైన తర్వాత, అవశ్యము వియ్యమందవలయునని, కామందకి జూచుచుండగా ప్రమాణము చేసికొనిరి.

### కథ.

అట్లు కొన్ని సంవత్సరములు గడచెను. భూరివసు పద్మావతీ పురమునకు మంత్రి అయ్యెను. అతనికి 'మాలతి' యను నొక కుమార్తె యుండెను. దేవరాతుడు కుండిన నగరమునకు మంత్రి అయ్యెను. అతనికి 'మాధవుడు' అను కుమారుడుండెను. కామందకి మాత్రము ఒక బౌద్ధ సన్యాసిని అయి పద్మావతీ పురములోనే నివసించుచుండెను. దేవరాతుడు తన కుమారుడు మాధవుని, అతని మిత్రుడు మకరందునితోను, కలహంసుడను నమ్మకమైన సేవకునితోను కామందకియొద్ద రాజనీతి శాస్త్రము జదివించుకొఅకు పద్మావతిపురము బంపెను.

పద్మావతీపురపు రాజైన చిత్రకేతుయొక్క యేకపుత్రుడు ఉన్నట్టుగా ఉండి అకస్మికముగా మాయమయ్యెను. రాజుకు మనస్సు చలించి పిచ్చివానిగా మారిపోయెను. అట్టి పరిస్థితులలో సేనాధిపతియైన నందనుడు మంచి పలుకుబడి సంపాదించెను. మంత్రి భూరివసు వెన్ని ప్రయత్నములను చేయుచున్ననూ, నందనుడు రాజును

రాజునులో బఱచుకొనెను. మాలతిని, నందనుడు పెండ్లాడ నిశ్చయించి, ఆమె తండ్రి భూరివసునడిగెను. కాని అతడు అంగీకరింపడు.

అట్లు భూరివసుచే నిరాకరింపబడి, నందనుడు మిక్కిలి కోపముతో వచ్చుచుండెను. ఆ దారినొక యంధ భిక్షుకుడు పాడుకొనుచు పోవుచుండగా వానిని నందనుడు చావదన్నుచుండెను. అట్టి దృశ్యమును చూచుచుండియు ఎవ్వరును నందనునితో కలుగజేసుకొనుటకు సాహసింపలేకపోయిరి. అదే సమయమున మాధవుడు, తన మిత్రులతో ఆ దారిని బోవుట తటస్థించెను. వారు చూచి నందనునడ్డుకొనగా, అతడు మండిపడి తన సైనికులతో సహా వారితో పోరాడుచుండెను. ఆ పోట్లాట తీవ్రముగా జరుగుచుండగా, కామందకి ఆ మార్గమున వచ్చి, నందనుని మందలించి, మాధవుని అతని స్నేహితులను రక్షించెను. కలహంసుడు, ముందుముందు మాధవ మకరందుల సహాయము కొఱకు, యుక్తితో నందనుని పక్షము జేరెను. ఈ పోట్లాటంతయును తన మేడ మీదనుంచి చూచుచున్న మాలతి, మాధవుని ధైర్య సాహసములను జూచి అతనిని ప్రేమించును. మాధవ, మకరందులిరువురును కామందకి యాశ్రమమునకు పోయి అచ్చట చదువుకొనుటకు స్థిరపఱచుకొనిరి.

నందనుడు మాయమయిపోయిన యువరాజును వెదకి తెచ్చెదనని మాయమాటలు చెప్పి రాజును పూర్తిగా, వశబఱచుకొనును. తత్ఫలితముగా రాజుచే, మాలతిని తనకిచ్చి వివాహము చేయునట్లుగా భూరివసు వద్దనుండి ఒక విధమైన వాగ్దానము తీసుకొనునట్లు జేసెను. తన జన్మదినోత్సవ సందర్భమున నొక నృత్యరూపమైన నాటక మాడించుటకు తన వద్దనే పని చేయుచున్న కలహంసుని నందనుడు నియమించి, దానికిగాను భూరివసును, మాలతిని ఆహ్వానించెను. నందనుని చెల్లెలగు మదయంతియును, మాలతియును, ఆ నాటకమునకు వత్తురని, కలహంసుడు మాధవ మకరందులను, యిద్దరు నటకులుగా తెచ్చి నాటకమాడించును.



నాటకము జూచిన పిదప మదయంతి మకరందుని ప్రేమించును. అట్లనేక సంఘటనల ఫలితముగా మాలతీ మాధవులును, మదయంతీ మకరందులును, ఒకరినొకరు గాఢముగా ప్రేమించుకొందురు. కలహంసుడుగూడ, మదయంతి చెలికత్తెలయిన లవంగి, కురంగిలను ప్రేమించును.

ఇట్లుండగా, భూరివసు రాజుకిచ్చిన వాగ్దాన ప్రకారము నందనునకు మాలతినిచ్చి వివాహము చేయుట నిశ్చయమవును. ఇది తెలిసి మాలతీ మాధవులిరువురును విచారసాగరమున మునిగిపోవుదురు.

పద్మావతీ పురపు పొలిమేరలోనున్న యొక పాతాళ గృహమున అఘోరఘంటుడను కాపాలికుడొకడు కరాళశక్తిని గొల్చుచు ఆమెకు నరబలులిచ్చుటకు ప్రయత్నించుచుండును. దానికిగాను తన ముఖ్య శిష్యురాలైన కపాలకుండలను నియమించి. ఉత్తమ వంశములో జన్మించి యొక కన్యను బట్టి దీసుకొని రావలసినదని ఆజ్ఞాపించును. నందను బెండ్లాడుటకిష్టపడక ఆత్మహత్యగావించుకొనుటకు సిద్ధముగానున్న మాలతిని జూచి, కపాలకుండల తన వెంట వచ్చిన కాపాలికుల సహాయముతో ఆమెను యెత్తుకొని పోవుచుండెను. అదే సమయమున, మాలతి తనకు లభించలేదను విచారముతో స్మశానములో తిరుగుచున్న మాధవుడు, కాపాలికులు దేనినో మోసికొని వారి గుహకు పారిపోవుచుండుట జూచెను. ఆ ఎత్తుకొని పోవబడునది మాలతియని తెలియకుండగనే, అదేమోయని చూచుటకొఱకు వారిని మాధవుడు వెంబడించును. తిన్నగా కరాళశక్తి గుడిలోనికి బోయి చూచు సరికి, అఘోరఘంటుడు మాలతిని బలియిచ్చుటకు సిద్ధముగానుండును. అది జూచి మాధవుడు తత్క్షణమే మాలతిని రక్షించి ఆమెను తిన్నగా గొనిపోయి, ఆమె కొఱకు ఆరాటపడుచు కామందకి ఆశ్రమమునకు వచ్చిన భూరివసున కప్పగించును.

వివాహమునకు ముందురోజున మాలతి తన చెలికత్తెలతో దుర్గాలయమునకు వెళ్లును. అచ్చట నందనుని యింటనుండి తీసుకురాబడిన

పెండ్లిదుస్తులు ఆమె ధరించుటకిత్తురు. కామందకి పన్నిన మాయోపాయమువలన, అంతకుముందే ఆ దేవాలయములోనికి మాధవ మకరందులువచ్చి రహస్యముగా దాగొనియుందురు. కామందికి, మకరందుని బిలిచి పెండ్లి దుస్తులను ధరింపజేసి మాయ మాలతిగా తయారుజేసి పంపించును. మాలతీ మాధవులకు దేవి యెదురుగా వివాహముగావించి ఒక రహస్య బిలమార్గము ద్వారా పంపివైచును. మాలతి వేషములోనున్న మకరందునకు నందనునితో యథావిధిగా పెండ్లి జరిగిపోవును. తరువాత శోభనపుగదిలో మాయమాలతిచే నందనుడు నిరాకరింపబడును. అంత నందనుడు తన చెల్లెలు మదయంతిని మాలతిని మంచి మాటలు చెప్పి ఒప్పించమని పంపించును. మదయంతి పోయి ఆ మాలతి వేషములోనున్నది తన ప్రియుడు మకరందుడేయని తెలిసికొని, వారిద్దరు కలిసి పారిపోవ ప్రయత్నింతురు. అదిజూచి నందనుడు తన సైనికులతో సహా వారి నెదుర్కొనును. మకరందుడు, కలహంసునితో మదయంతిని, మాలతీ మాధవులు తనకొఱకు వేచియున్న స్థలమునకుగొని పొమ్మని చెప్పి, తానొక్కడను నందనునితో పోరాడుచుండను. కలహంసుడట్లు మదయంతితోపోయి, మాధవుని మకరందుని సహాయార్థము బంపును. మాధవ మకరందు లిర్వురును ఎంతసేపటికిని రాకపోవుట గాంచి, మాలతీ మదయంతు లిర్వురును తమ దగ్గఱ వేచియున్న కలహంసుని వారిర్వుర సహాయము కొఱకు బంపుదురు. మాలతీ మాధవులపై ఎన్నటికైనా, పగసాదించ నిశ్చయించుకొని తిరుగుచున్న కపాలకుండల, మాలతీ మదయంతు లిర్వురును ఆ ప్రదేశమున యొంటిగా ఉండుటజూచి, తిరుగ వారినిద్దఱనెత్తుకొని పోవును. మాలతీ మదయంతు లిర్వురను, మరి యింకొకరిని....................ముగ్గురనూ కలసి ఒకేసారి కరాళశక్తికి బలినీయ కపాలకుండల సిద్ధముగా నుండను..................

దేహము గగుర్పొడచు తరువాయి సంఘటనలను తెల్లని తెరమీద చూచి ఆనందించండి.

★ ★

# "మాలతీ మాధవం"

## — పాటలు —

1. మాలతి:— త్రితాల్

హాయిగ 'కో' యని తీయవె రాగము కోకిలా సఖీ!
జలజలపారే। చెలి సెలయేరా!
కలనాదముతో। గావింపవె శ్రుతి!
ఓసీ! భ్రమరికా! గొను నాదము।
ధణ ధణ ధణయని తాండవమాడుమ। ఓమయూరికా!
దూరమునకు చనకే! చెలి పురరి!
చేరగరావే! శుకకుమారి ప్రియవు
నీవే శారీ! వడిగారారే!
మోద మొసగరే ॥ హాయిగ ॥

2. అంధ భిక్షుకుడు:— పంజాబీ

నాడెముగాదీ పాడు శరీరము।
నమ్మకురా నరుడా! నాడెము ॥
కనబడుచు క్షణమున గాలిలో
కరగుగదా! నరుడా! చూడర! నాడెము ॥
నానా వ్యాధులూ స్థిరముగ వసించే!
కానసమారా! కానవచేరా!
ఈ నీచపు ఘటమేమి భ్రాంతి!
నమ్మకురా నరుడా!
అభిమానము కామాదులగనగా।
ప్రాణములే కడుభారమా।
క్షణికపు బ్రతుకుపై చెడారిన।
కలుగునె లాభము సుంతైనా।

వయసు తోలగినా మూర్ఖుండై ।
వనితలనీ పెండ్లిండ్లనుచును ।
భ్రమపడుటే చెడుగా చూడర ॥ నాడెను ॥

3. మాలతి :— త్రితాల్

ఘనుడే సుగుణుడే అహా ॥ ఘను ॥
గౌరవింప తగువాడె చెలియా ॥ ఘను ॥
కరుణాసాగరుండే । పరమోత్సాహ పారీణుండే ।
తరమా నే అతనిన్ మరువ । తానే కాదే పురుషవరుండు ॥
మానస సరసీ మంజులరేఖా ।
మానితహంసా తానే తానే ।
అవిరళ స్వప్నగాధా ।
మధురకవీ తానే ।
ప్రవిమల రాగ నిధానము తానే ।
ప్రియుడే ! ప్రియుడే !! ప్రియుడే !!!

4. ప్రార్థన పాట—త్రితాల్

జై మహేశ ! నటరాజా !
కామకోటి కమనీయా । మహనీయ !
కనకమయ విగ్రహ ॥ జై ॥
సోమఖండధర ! సూర్యభాస్వరా ;
సామగీతనుత ! సంధ్యా వినోద !
రజత గిరికళా ! రంగవిహారా !
విజయసూత్రధారా ! విజయసూత్రధారా !!
విజయసూత్రధారా !!!

5. మకరందుడు :— త్రితాల్

లేదో ! మరలా నాకా భాగ్యము !
తరుణీ మణి నే మరలగననో ॥ లేదో ॥
బ్రతుకన్ తరమే । ప్రణయినిగనకే ।
మొదటనుగనుటే । పొదవెను వృధయై ॥ లేదో ॥



6. కామందకి :— త్రితాల్

భ్రాంతిమదిని విడుమా । మాలతి !
శరశాంతిని చే కొనుమా కుమారీ !
సుఖాశాకరుడే సుగతుడు తల్లీ ! భ్రాంతి ॥
శూరశేఖరుడు । నాటి ఘనుండె ।
సుందరాంగుడా నేటి నటుండు ।
మాయమ్మా ! యిరువురు నొకటే ! భ్రాంతి ॥

7. మదయంతి & మకరందుడు :—డైలాగ్—ధుమాళి

మక :— ప్రేమము దాచగదే । నా ! ప్రేమము ॥
మద :— ఓహో ! నీ ప్రేమకు భయమా !
ఎవరికి గావలె, ఎటవైచిన మారనులే ॥
మక :— అభయంబీయగదే ! నాకు !
మద :— ఏమీ ! దేవతనా !
సరి సరి, దెలిసెనులే ! యిదేనా !
మక :— అదియే ! అదియే !
ధన్యుడ ధన్యుడగా ! ప్రేమము ॥

8. మదయంతి ; లవంగి & కురంగి :—ధుమాళి

మద :— ఓయీ ! విజయా వేషధారీ !
ప్రేయసి గొనిపో ! ఋషివైనావే !
నినుగనగా । నిను చేకొనగా ।
ఎంత తపించె । కాంత సుభద్ర ! ఓయీ ॥
ఏశ్రమలేనిదే । మీ ప్రేమంబే
సాహసంబె సఫలంబౌనో ।
ప్రణయలీలా పరులకెల్లా
గురువులారా ! మీరే కారే ! ఓయీ ॥

కేర్వా

లవంగి :— పూలను గూర్చినే । మాలిక జేతును !
మాలిక గొనినా । మగనికి వేతును !
నా మగడదిగని । "హా" యని నవ్వును !

దాద్రా

కురంగి :— నవ్వు నవ్వితే నవ్వాలి। నానాధుడే!
పాడ పాడితే। పాడాలి కలహంసుడే! నవ్వు ॥

9. మాధవుడు ; మకరందుడు ; కలహంసుడు :—ధుమాలి

మాధ :— లేమా! సౌందర్య సీమా! లేమా ॥
దీపిత సద్గుణధామా! రూపమునొందిన ప్రేమ! లేమా ॥
నా భాగ్యంబున నాకమునుండి।
ధరపై దిగినో తారళ్య సదనా!
మంజుల గుణ నా మాలతి! లేమా ॥

త్రితాల్

మక :— వరరుచి విలాస భాసురవదనా!
ప్రణయాస్థాన మహారాజ్ఞీ! వర ॥
నాళీకానన నా మదయంతీ!
నగవే ధరణికి నీవే! తరుణీ నీకెన ధరణిని గలరా!
ప్రణయా స్థానమవే! వర ॥

కేర్వా

కల :— నా జాంబవతీ! నాదు లవంగీ!
నా వానరముఖీ! నాదు కురంగీ!
తాళజాలనే! మూర్ఛ వచ్చనే! రారే! రారే!! రారే!!!

10. మాలతి & మాధవుడు :—డైలాగ్—త్రితాల్

మాల :— సుందర నందన మీలోకము! సుంద ॥
నందన సుందర లోకము!
మాధ :— కలవాణీ! మధురమే! అహా!
మాల :— సుందర నందనమే!
మాధ :— రమ్య రమ్యగుణ రంజిత మౌగా!
నవ్య నవ్య రుచి నందిత మౌగా!
మాల :— అనుపమ ప్రేమ మనోజ్ఞంబౌగా! సుంద ॥
మాధ :— సురుచిరమౌగా। సుఖిమయమౌగా!



ల :— చూడ సొంపై యెంతో యింపై
ల & మాధ :—నిరత వసంత శుభాంతంబౌగా! సుంద ॥

మదయంతి & మకరందుడు :—డైలాగ్—దాద్రా

ద :— సరసుడ వౌరా! చాల్చాలు కపట మతి
కరముదనిసితి దరియక పోరా! సర ॥
క :— యంత కోపమేలా! కొంత దాచుచాలా!
ద :— ఔలే! సరిలేలే! మేలే! సర ॥
క :— ప్రియతమ వీవే!
ద :— బలే మంచి మాటే!
క :— నాకు హక్కు లేదా! ఈ సరస్సు నీదా!
ద :— కాదా! మరినీదా! వాదా! సర ॥

లవంగి; కురంగి & కలహంసుడు :—కేర్వా

ల :— నా రాణీ ముద్దుల రాణీ!
ఇటురావే। నాదొరిసానీ! నా రాణీ ॥

రం :— ఎవరు! ఎవరు! రాణీ!
వం :— ఎవరయ్యా! ఆ దొరసాని
రం :— ఎవ్వరు! నేనే రాణీ!
వం :— ఆఁ! నీవుగదే! ఆ సానీ!
రం :— మాటలు తిన్నగ రానీ!
వం :— నీ పోటీ దూకుడు మానీ!
రం :— తగవులు బెట్టగ నగునా!
వం :— ప్రియుడా! నీకిది తగునా
ల :— తీరుబాటుగా అనుకో తగదా! సమయము రాదా!
రం :— యిపుడే! యిపుడే!
వం :— యిపుడే! యిపుడే!
ల :— నా రాణీ! రాణీ! యిపుడే!

11. మాలతి :— త్రితాల్

అధోగతినైతి। విధి పగబూనె
వృథా బ్రతుకేలా ! అధో।
మధుర విలాసా ! నిధి చేజారె !
వ్యథయే మీరె ! నాకీ ! వృథా బ్రతుకేల !
కఠిన తమంబొ ! కానన భూమి।
నా జీవితము । నాకే భరంబొ ।
భరియింపజాలా । ఈ తాపము నే ।
వదలదమేను । నాకీ వృథా బ్రతుకేలా ! అధో ॥

12. మాధవుడు :— త్రితాల్

ప్రియతమ ప్రణయనిధీ! నా జీవనాధారా ! ప్రియతమ ॥
ఇంతే నా । నా భాగ్యమయో ! ఎంతెంతో మురిసితినే !
విడుతునిదే! ప్రాణములన్ ! ప్రేమరాశీ! నీకై! నీకై!! నీకై!!!

13. కపాలకుండల :—

త్రితాల్

ఓ బాలా ! ముద మొందవే ! బాలా ॥
త్రిభువన జననికి । కృపాపూర్ణ ప్రధాన । బలిపె । ఓ బాలా ॥
ధన్యవే విమలచరితా । మాన్యదే పుణ్యశీలా ।
సఫలమే నీనుజన్మ ! త్రిభువన ॥ ఓ బాలా ॥

14. మాలతి & మాధవుడు :— డైలాగ్ — త్రితాల్

మాల & మాధ :— సరసిజ దళనయనా ! దేవీ !
కరుణా జలనిధి విశాల హృదయా ! జననీ ! సరసిజ ॥
మాల :— పరమ దయా నిలయా !
మాధ :— సుందర దరహాసా వికాసా !
మాల & మాధ :— ఉజ్వల రూపా । ఉడుగణ దీపా !
హృదయ విహారిణి । జనగణ భరణీ ! జననీ ! సర ॥
మాల :— సలలిత మగునీ । చరణమె శరణము । జీవన వనిలోన ।
మాల & మాధ :— మృదులములగునీ పదములె గొలతుము ।
మధుర మధుర మానసమర్పింతుము ।



మదిముద మొదవెన్ । మాతరో ! నీ దయ !
మముగను సతతము । మంజుల హాసిని !
మం :— ప్రేమికులారా ! విజయము ! విజయము !
కామితార్థములగని సుఖపడుడీ !
మాల & మాధ :— జననీ ! సరసిజ దళనయనా !

15. కురంగి ; లవంగి & కలహంసుడు :— దాద్రా

కురం :— పర పురుషుని దరియ తగునటే !
లవం :— పరుడె వడే ! యితడే నా వలచిన పతిగాడే !
కురం :— వరుడు కాడె ! పరుడు నీకు ! పర ॥
లవం :— తెగవాగెను తగదు సుమా !
కురం :— పొగరణతును వగలాడీ !
కల :— చెటా పటీ ! ధణా ధణీ !
కురం :— నిన్ను చీల్చివేతు నే !
లవం :— నిన్ను చీల్చివేతు నే !
కల :— రవ్వా రట్టేల ! రాజీకి రారే !
కురం :— రాజీ దీనితో నా ! రాజీ దీనితో నా !
లవం :— రాజీ దీనితో నా ! రాజీ దీనితో నా !
కురం :— వదరకే ! వదరకే !
లవం :— మదమే । వదలింతు నే !
కల :— మేర మీరిపోరనేల । చెడెదరు విడరే !
కురం :— విడుతునా !
లవం :— విడుతునా !
కల :— విడువకున్న కలియబడరె ! కానీరె !

16. మాలతి :— కేర్వా

లోకము లేలెడు రాజా శశాంకా !
చేకొను స్వాగతమూ ! చంద్రా ! లోక ॥
ప్రేయిసి కొఱకై ! శ్రమ నొందితివో !
వెంగలి చందురుడా ॥
పూచిన వెన్నెలలోనే । చూచితి నీ వలపోయీ !
కడలియె నిన్గనెనా । కడలిని గన్నది నీవా ! ఉడా

నీ తాకుడదియే । నిఖిలము మమతన్ । బడద్రోయునుగా
ఐంద్ర జాలికుండ వే మొ చంద్రా! లోకము ॥

17. నందనుడు :— ఆదితాళం
మోవి ఆ నగ నిమ్మా! ఓ ముద్దుల గుమ్మా! మోవి ॥
భావజుండు త్వవ్వించి నట్టి ।
రసభావిలోని, జలభాండమైన! నీ మోవి ॥

18. కాపాలికుల పాట :—త్రితాల్
హే! జననీ! భీకర కరశత! హే జననీ!
ఘోర వీర రిపు । వార భారహర
ఘోర చారు సుభుజా! హే జననీ!
ఆ కీట బ్రహ్మ పర్యంత సమస్త జీవచైతన్యా!
లోకాలోక మహాలోక విలోకనైక కారుణ్యా!
నిరత దురిత హరణా! భరిత పరమ కరుణా!
శరణు శుభద చరణా! హే జననీ ॥
రక్తమాల్యచయ । రెంజిత సుగుళ
ముక్తకేశ భరయుక్త తారకా!
శిష్ట పోషణీ! దుష్ట శోషణీ!
నవజలధర గురుఘోషా! హే జననీ ॥

19. మాలతి & మాధవుడు :—డైలాగ్—దాద్రా
మాధ :— ప్రేయసి నా మాలతీ!
నవనీత మృదుల హృదయా । ప్రేయసి ॥
మాల :— నవనీత చోరుడ వీవె । నా మానస చోరుడ వీవె ।
ఆహా! నీ ప్రేమయే నాకు ।
యిహపర జీవ సూత్రంబా! ప్రేయసి ॥

మదయంతి & మకరందుడు :— దాద్రా
మక :— చల్లని మారుత మాహా! మది ఝల్లని త్రుళ్ళించే దేవీ;
మద :— గాలికే మదిత్రుళ్లెనా! నీ మనసే గాలి పడగానా! చల్లని
లవంగి ; కురంగి & కలహంసుడు :— కేర్వా
కల :— లోక మిందతా । సౌఖ్యమె గాదా



కురం :— సౌఖ్యము కొరకే । లోకము గాదా!
లవం :— నీ లీల! ఓ మన్మధా! జై! జై!! జై!!!
20. కేర్వా :—
మందయానరావే - నీ మాధవుడల్లడుగో జలకములాడే...
జలజముఖులుగల కొలను, గనగ, నా మదిలో
ముదరమే జనియించెను గా ॥
సొంపైన కురులే ఓ బాలా భూలోక మోహినివె చాలా
జగదేక సుందరివె - లలనా ముగువా సఖియా, చెలియా
కోపమేలనే చానా నీ గోథిగంబు నాతో నా
ఏద నీవు నేను జలకముల నాడుదము-రావేయిటురావె చెలి
సుమఖర బారికి తాళగలేనే। ॥ మం ॥

## — పద్యములు —

1. చిన్న కామందకి :—అడానా
గీ॥ నీకు పుత్రిక, పుత్రుండు నీకుగాని
నీకు పుత్రుండు, పుత్రిక నీకుగాని
ంలుగు నెడ వియ్యమంద మీరలు గ్రహించు
నీ మహా ప్రమాణమునకు నేను సాక్షి.

2. కపాల కుండలు :— మోహన
ఉ॥ ఒక్క వధూటికై శ్రమమునొందగ । చండికసత్ప్ర పాప్తివే
రొక్కడుగూడ చేపడిరొ ; సుద్ధతమై గొనిపట్టి తెచ్చినే।
నొక్క క్షణమ్ములోననె మహోజ్వలయుక్తి కరాళ శక్తికిన్ ।
జక్కగ ఏరలన్ బలియొసంగెద । తీర్పద వైర భారమున్.

3. మాలతి :— పటదీప్
ఉ॥ పుత్రిక సౌఖ్యమింత తలపోయగజాలని తండ్రికోసమో ।
పాత్రతలేని కార్యముల పార్గొను బంధు జనాళికోసమో ।
మైత్రియు ప్రేమమున్ మరలు మన్నన మీరగనన్ను గోరియే
మాత్రము సౌఖ్యమందక ప్రమాదము నంబడు నాథు కోసమో!

4. కామందకి :— కేదారగౌళ
సకల సుభదాత సుగతుడు సాక్షిగాగ
పరమపూత దేవ్యాలయాభ్యంతరాన

ప్రణయ జీవులు మాలతీ మాధవులకు
చేయుచుంటి వివాహమ్ము చిత్తమలర

5. మాధవుడు :— యమన్ కళ్యాణి

మ॥ ఇది కామందకి సత్కృపా మహిమ। నేనెన్నెన్ని జన్మాలనో।
ముద మారంగను జేసినట్టి సుకృతంపు వ్వత్ఫలంబౌనిదే।
అదిరా, నా ప్రణయాధి దేవతను నా యాత్మేశ్వరిన్ మాలతిన్।
హృదయానందముగా గ్రహించిన సుఖంచీనాడు సంధిల్లెగా!

6. నందనుడు :— ఆనంద భైరవి

ఉ॥ మారుడు క్రూరుడౌచునను మాటికి మాటికి వాడికోలలన్।
గారిము వెట్టుచుండె; ననుగావక నీ విటుత్రోసి పుచ్చినన్।
హే! రమణీ మణీ! యముని యింటికి బోయెద బాటసారినై!
ధీరత నొక్కసారి కడతేరిన నాథుడు రాడు కామినీ!

7. మాలతి :— హిందోల

మనసులో కోర్కె మనసులోననె యడంగ
బుడగ చందాన నడగారి పోవుచుంటి
మరల నింకొక జన్మమే వదలునేని
నాథుడౌ గాక నాకు నా మాధవుండే!

8. కలహంసుడు :—

అర్జునుండట్లు సన్యాసి వేషంబు
వహియించి మించి రైవతకాద్రినున్న
నెరిగి కృష్ణుడు వాని నింటికి దెచ్చి
తత్సేవకై సుభద్రను సమర్పించు

9. కలహంసుడు :—

అర్జును గుట్టు మట్టంతయు శౌరి
సత్యకుం జెప్పు హాస్యమునకై యామె
తాను సుభద్రను తప్పించి పంపి
స్వయముగా తత్సేవ జరుపుగా బూను.

---

హొసలి పవర్ ప్రెస్, అలసూరు, బెంగళూరు.